# రాక్షస క్రీనీడలో

రియల్ స్టోరీ

మురళీకృష్ణ

**2001.** గదిలోకి వచ్చిన డిటెక్టివ్ 'పాల్ గిల్లెస్పీ' *(Paul Gillespie)* వైపు అసంతృప్తిగా చూశాడు యూనిట్ కమాండర్ గేరీ ఎల్లిస్. చేతిలోని ఫైల్‌ను టేబిల్‌పై విసిరికొట్టాడు.

"మన జీతాలు ప్రజలుకట్టే పన్నుల డబ్బుల్లోంచి వస్తాయి. అంటే మనం ప్రజల డబ్బుమీద బతుకుతున్నామన్న మాట. ఆ డబ్బును దుర్వినియోగం చేస్తే మనం నేరస్తులమౌతాం".

కమాండర్ మాటల్లోని ఉద్దేశం గిల్లెస్పీకి అర్థమైంది. తమ కార్యకలాపాలు, కేసుల వివరాలు కమాండర్ అడిగినప్పుడే గిల్లెస్పీ విషయాన్ని ఊహించాడు. కమాండర్ దాడిని ఎదుర్కొనేందుకు సిద్ధంగానే వచ్చాడు.

"మీ యూనిట్ వల్ల లాభం ఏమీ కనపడటం లేదని రిపోర్టులు వస్తున్నాయి. అసలు మీ యూనిట్ అవసరం లేదని పై అధికారులు అభిప్రాయపడుతున్నారు. నేను కూడా వివరాలన్నీ పరిశీలించాను. ఇంటర్నెట్ చైల్డ్ పార్నోగ్రఫీ యూనిట్ అనవసరం అని రికమండ్ చేయాలని అనుకుంటున్నాను" గిల్లిస్పీవైపు సూటిగా చూస్తూ చెప్పాడు గేరీ.

"యూనిట్‌ను కొనసాగించాలా, వద్దా అన్నది మీ నిర్ణయం. కానీ ఇంటర్నెట్ చైల్డ్ పార్నోగ్రఫీ అన్నది మామూలు సమస్యకాదు. ఓ కంప్యూటర్, ఒక డిటెక్టివ్‌ను నియమించి ఫలితాలు ఆశాజనకంగా లేవు, కాబట్టి యూనిట్‌ను మూసేద్దామనటం అర్థరహితం. చైల్డ్ పార్నోగ్రఫీ భయంకరమైన సమస్య. మనకు అర్థమైన దానికన్నా మరింత తీవ్ర సమస్య ఇది. మనం కళ్లు మూసుకుని సమస్య లేదని అన్నంత మాత్రాన అది అదృశ్యమైపోదు".

"బాగుంది. కానీ ఏది సమస్య? కంప్లయింట్లు లేవు. నేరస్తులు లేరు. అరెస్టులు లేవు. నువ్వేమో ఫండ్స్ కావాలంటున్నావు. డిటెక్టివ్‌ల సంఖ్య పెంచాలంటున్నావు. నన్నెలా ఆమోదించమంటావు?"



"నెట్‌లో పిల్లలపై అత్యాచారాలనే ప్రత్యేకంగా ప్రదర్శించే సైట్లున్నాయి. వీటిలో మిలియన్ల సంఖ్యలో పిల్లలపై అత్యాచారాలను ప్రదర్శించే ఫోటోలున్నాయి. పసిపిల్లలను హింసించటం, వారిని కట్టేయటం, పలు రకాల ఘోర హింసలకు గురిచేయటం, వారిని లైంగిక అత్యాచారాలకు గురిచేయటం వంటి అనేక వికృతాలకు నెట్ కేంద్రం అవుతోంది. మిలియన్ల సంఖ్యలో ప్రజలు వీటిని చూస్తున్నారు. ఇలా చూసేవాళ్లనేకులు తమ వంతుగా అత్యాచారాలు చేస్తున్నారు. అమెరికాలోనే 50,000కు పైగా పసిపిల్లలు అత్యాచారానికి గురవుతున్నారు. జీవితాంతం మానసిక రోగులవుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో మనం ఈ చైల్డ్ పార్నోగ్రఫీ నెట్‌వర్క్‌ను వదిలేస్తే ప్రజలకు ఎంతో అన్యాయం చేసిన వాళ్ళమవుతాం. మనం డబ్బు ఖర్చు, ఫలితాలు అంటూ చూస్తూంటే సమాజాన్ని భ్రష్టు పట్టించటంలో నేరస్తులతో మనమూ చేతులు కలిపిన వాళ్ళమౌతాం" ఆవేశంగా అన్నాడు గిల్లెస్పీ.



"నీతో నేను ఏకీభవిస్తాను. కానీ నువ్వు నాతో వాదించినట్టు పై వాళ్లతో నేను వాదించలేనుకదా! మనం చేస్తున్న పనివాళ్లకేం చూపించాలి? బడ్జెట్ పెంచమని ఎలా అడగాలి?" గిల్లెస్పీ నవ్వాడు. "ఈ సి.డి. చూపించండి" అంటూ ఓ సి.డి. తీసి కంప్యూటర్‌లో పెట్టి ఆన్ చేశాడు.

నిర్లక్ష్యంగా కంప్యూటర్‌వైపు చూసిన గేరీ కళ్లు పెద్దవయ్యాయి. ఏదో అనాలని తెరచిన నోరు మూతపడలేదు. అతడి గుండెల్లో మంట మొదలైంది. హృదయంలో ఆవేదన తుపానులా ఎగసిపడుతోంది. నెలల శిశువులపై అత్యాచారాలు జరుపుతున్న దృశ్యాలు! పసిపిల్లలను పలు రకాలుగా ఘోరంగా హింసిస్తున్న దృశ్యాలు. గేరీ తల తిరిగిపోతోంది.

'ఓ ఎనిమిదేళ్ల బాలిక నగ్నంగా ఉంది. ఆమె మెడపై కత్తి పెట్టారెవరో. ఆ పాప, తనని అనుభవించమని ఆహ్వానిస్తోంది. గేరీ కడుపులో తిప్పసాగింది. ఇటువంటివి చేసేవారు మనుషులుకాదు, పశువులు. కానీ ఇవి చూసి ఆనందించే వాళ్లని ఏమనాలి? ఇదేం ఆనందం?'- ఆ సి.డి.లో చివరి దృశ్యాన్నిచూస్తూ, అప్రయత్నంగా బాధతో కేకపెట్టాడు గేరీ.

ఓ అయిదేళ్ల అమ్మాయి నగ్నంగా ఉంది. కుక్కలను కట్టేసే బోనులోకీ ఆమెను పట్టించారు. కుక్కలా ముడుచుకుని ఆ బోనులో కూచుంది ఆ అమ్మాయి. ఆమె శరీరం నిండా గాయాలున్నాయి. అయితే, గేరీకి అమితంగా బాధ కలిగిస్తోంది, ఆమె కళ్లల్లో స్పష్టంగా కనిపిస్తున్న భయం! పాప ఏడుస్తోంది! ఎంత రాక్షసత్వం! అది చూసి తట్టుకోలేక భోరుమని ఏడవసాగాడు గేరీ. అతడివైపు నిర్లిప్తంగా చూస్తూ నిలబడ్డాడు గిల్లెస్పీ.

* * *

తెరపై కనిపిస్తున్న బొమ్మవైపు పరిశీలనగా చూస్తున్నాడు గిల్లెస్పీ. అతడి పక్కన అయిదారు కంప్యూటర్ల ఎదురుగా అయిదారుగురు డిటెక్టివ్‌లు అదే బొమ్మను పరిశీలనగా చూస్తున్నారు.

"ఇవన్నీ ఒకే అమ్మాయి బొమ్మలు" చెప్పాడు డిటెక్టివ్.

"అమ్మాయి అనకు, పాప అను. పదేళ్లు కూడా సరిగ్గా ఉండవు" అన్నాడు ఇంకో డిటెక్టివ్.

"జాన్, నువ్వు పాప వంటిమీద ఉన్న టీ షర్టును పరిశీలించు. వుడ్, నువ్వీ నేపథ్యాన్ని పరిశీలించు" చెప్పాడు గిల్లెస్పీ.

ఒకే పాపవి రకరకాల ఫోటోలను ఒక దగ్గర చేర్చారు వారు. ఆపై 'ఫోటో-ఎడిట్ సాఫ్ట్‌వేర్' ఉపయోగించి, బొమ్మ పరిమాణాన్ని పెంచి అణువణువునూ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఒక ఫోటోలో పాప ఏదో హోటల్‌లో బెడ్‌పై ఉంది. సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఫోటో నేపథ్యంలో గదిలోని వస్తువులను గుర్తించటం ద్వారా హోటల్‌ను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారొకరు. కిటికీలోంచి కనిపిస్తున్న బయటి దృశ్యాన్ని ఎన్లార్జ్ చేయటం ద్వారా ప్రాంతాన్ని గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు ఇంకొకరు. ఓ ఫోటోలో పాప గర్ల్ స్కౌట్ యూనిఫారం వేసుకునుంది. కానీ ఆ యూనిఫారంపై ఉండే స్కూలు తాలూకు చిహ్నాన్ని (లోగో) కనబడకుండా చేశారు. వీలైతే అది ఏ స్కూలుదో కనుక్కోవాలని ప్రయత్నిస్తున్నారు. సి.డి. చూసి గేరీ చలించిపోయాడు. పై అధికారులతో తీవ్రంగా వాదించి 1.8 మిలియన్ డాలర్ల నిధులను మంజూరు చేయించాడు. గిల్లెస్పీసైతం తన వంతుగా ఇతర దేశాల పోలీసు అధికారుల సహకారం సంపాదించాడు. గిల్లెస్పీ ప్రయత్నాల గురించి తెలిసిన కొందరు పెద్దలు స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చారు. కొందరు సామాజిక కార్యకర్తలు తమ వంతుగా గిల్లెస్పీకు సహకరించేందుకు ముందుకు వచ్చారు. దాంతో పసిపిల్లలపై జరిగే నేరాలను పరిశోధించే యూనిట్ పని వేగవంతమైంది. ఇలా 'నెట్'లో కనిపించే ఫోటోల విశ్లేషణతో నేరస్తులను పట్టుకోవాలనుకున్నారు. కానీ సాధ్యపడలేదు. ప్రస్తుతం 17మంది ఆఫీసర్లు 24గంటలు చైల్డ్ పార్నోగ్రఫీ సైట్లను మానిటర్ చేస్తున్నారు. కొందరు ఆఫీసర్లు పేర్లు మార్చుకుని పిల్లల్లా 'చాట్' చేస్తూ పసిపిల్లలపై అత్యాచారాలు చేసేవారిని పసికట్టాలని ప్రయత్నిస్తున్నారు.

> "పిల్లలపై అత్యాచారాలను సంపూర్ణంగా నిర్మూలించాలన్నది నా లక్ష్యం. ఇందుకు ప్రపంచమంతా కలసికట్టుగా ఉద్యమించాలి."

ఒకడు ఆ పాప టీ షర్టు బలవంతాన లాగి విసిరేశాడు. అది దృశ్యం ఫ్రేమ్ చివరలో పడింది. ఆ టీ షర్టుపై కొన్ని అక్షరాలు కనిపిస్తున్నాయి. వాళ్లు విసిరేయటంలో షర్టు ముడతలు పడింది. దాంతో మిగతా అక్షరాలు మడతలో, నీడలో ఉండిపోయాయి. వారికి కనిపిస్తున్న అక్షరాలు F, A. మొదటి అక్షరం 'ఎఫ్'. చివరి అక్షరం 'ఎ'. 'ఈ స్కూలు ఏ ప్రాంతానికి చెందిందై ఉంటుంది?' అని సాలోచనగా అన్నాడు గేరీ. "ఫ్లోరిడా" వెంటనే అన్నాడు గెల్లెస్పీ.

"జాన్ అక్షరాలపైన ఆ స్కూలు గుర్తు అస్పష్టంగా ఉంది. దాన్ని ట్రేస్ చెయ్యి. ఫ్లోరిడాలోని స్కూలు గుర్తులతో పోల్చు" గబగబా చెప్పాడు గిల్లెస్పీ. వాళ్లు ఆ పనిలో ఉండగా ఫ్లోరిడాలో తన మిత్రుడికి ఫోన్ చేశాడు.

"నువ్వు ఒక పని చేయాలి. ఫ్లోరిడాలో ఉన్న స్కూళ్ల జాబితా తయారుచేసి ప్రతి స్కూలుకు వెళ్లాలి. వాళ్ల స్కూలు గుర్తును మనకు ఈ మెయిల్ చేయాలి. మన పని అయిపోగానే ఆ గుర్తులను డిలీట్ చేస్తామని చెప్పు. చాలా అర్జంటని చెప్పు".

అతడికి ఉత్సాహంగా ఉంది. ఈ అయిదేళ్ల అమ్మాయి ఫోటోలు తరచుగా 'నెట్'లో దర్శనమిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా లీజుకు కొన్ని లక్షల మంది ఈ దృశ్యాలను చూస్తూండటంతో వాటి గిరాకీ మరింత పెరుగుతోంది. వాటిని తయారు చేసేవాడిని పట్టుకోవటమంటే, కొన్ని మిలియన్ మందిని హెచ్చరించటమేకాదు, ఇటువంటి నేరాలు చేసి తప్పించుకోలేమన్న భయం నేరస్తులలో కలిగించినట్టవుతుంది. మరో దృశ్యం వైపు వెళ్లాడు గిల్లెస్పీ.

అవి 18 నెలల పిల్లవాడిపై అత్యాచారాలు చేస్తున్న ఫోటోలు. వాటిలో ఒక ఫోటోలో కిటికీలోంచి ట్రాఫిక్ సిగ్నల్స్ కనిపించాయి. ఆ సిగ్నల్స్ పరిశీలించటం వల్ల అవి తయారు చేసిన కంపెనీని గుర్తించారు. ఆ కంపెనీ సిగ్నల్స్ ఎవరెవరికి సరఫరా చేసిందో కనుక్కున్నారు, వాటిని పరిశీలిస్తున్నారు. అయితే ఇప్పుడు గిల్లెస్పీ చూస్తున్న దృశ్యంలో ఆ బాబు చొక్కాపై రాసిన అక్షరాలు కనిపిస్తున్నాయి. వాటిని చూస్తూనే అరిచాడు గిల్లెస్పీ 'ఇది స్పానిష్ భాష. ఈ దుకాణం మాడ్రిడ్‌లో ఉంది." వెంటనే స్పెయిన్ పోలీసుల నెంబర్ కలపటం ఆరంభించాడు గిల్లెస్పీ.

* * *

గదిలోకి అడుగు పెట్టిన గిల్లెస్పీవైపు చూసిన గేరీ సంతోషంగా ఉన్నాడు. "గిల్లెస్పీ, ఇప్పుడే వార్త అందింది. స్పెయిన్‌లో ఏడుగురు సభ్యుల గ్యాంగ్‌ను అరెస్ట్ చేశారట. 11 నెలలనుండి ఆరేళ్ల లోపు పిల్లలను అరెస్ట్ చేసి వారిపై అత్యాచారాలు చేసే గ్యాంగ్ అది. ఇక నుంచి స్పెయిన్ పోలీసులు కూడా మనతో సహకరిస్తారట".

నవ్వాడు గిల్లెస్పీ. "బాస్! అయిదేళ్ల అమ్మాయి ఏ స్కూల్లో చదువుతోందో గుర్తించాం. స్కూలుకి మన ఏజెంట్లు వెళ్లారు. పాప వివరాలు తెలుసుకున్నారు" చెప్పి ఆగాడు గిల్లెస్పీ.

"ఇంతకీ అత్యాచారాలు చేసే వాడిని పట్టుకున్నారా?" ఆత్రంగా అడిగాడు గేరీ.

"వాడిని గుర్తించాం. అత్యాచారాలు చేసేది ఆ అమ్మాయి దగ్గర బంధువు. ఎఫ్‌బిఐ డిటెక్టివ్‌లు ఆ అమ్మాయి ఇంటికి వెళ్లే సమయానికి పాప ఇంటిబయట సైకిల్ తొక్కుతోంది. లోపల మరో వీడియోకి తయారీలు జరుగుతున్నాయి. ఇంట్లో 15 ఏళ్లనుంచీ తయారవుతున్న చైల్డ్‌పార్నో సీడీలు దొరికాయి. కెమేరాలు, ఆయుధాలు, రెండు కుక్కల బోనులు కూడా దొరికాయి. ఇవన్నీ చేస్తున్న అతడు సాఫ్ట్‌వేర్ నిపుణుడు. ఈ దాడిలో మరో ఘోరమైన నేరం బయటపడింది. ఇటీవలే వాడు మూడు నెలల శిశువులపై అత్యాచారం చేశాడు. అవన్నీ వీడియోలు తీశాడు".

గేరీ కళ్లల్లో నీళ్లు నిలిచాయి. 'రాక్షసుడు' అన్నాడు, పళ్లు పట పట కొరుకుతూ. "రాక్షసులుకూడా ఇటువంటి ఘోరాలు చేసేందుకు భయపడతారు" చెప్పి గది బయటకు వచ్చాడు గిల్లెస్పీ.

అతడు గది బయటకు రాగానే ఓ డిటెక్టివ్ అతడి కోసమే ఎదురుచూస్తూ కనిపించాడు.

గిల్లెస్పీని చూడగానే గబగబ చెప్పాడు. "బాస్! ఆరేళ్ల అబ్బాయి ఫోటోలో వెనక ఉన్న ఇటుకల గోడను పరిశీలించాను. ఆ ఇటుకల గోడపై ఉన్న ముద్రను బట్టి అవి తయారుచేసిన కంపెనీని కనుక్కున్నాను. కంపెనీద్వారా ఆ ఇటుకలను కొన్నవాళ్ల వివరాలు తెలుసుకున్నాను" అంటూ ఓ సెంటౌట్ చేతిలో పెట్టాడు.

"బాస్! నీకు ఈ మెయిల్ వచ్చింది" అరిచాడింకో డిటెక్టివ్.

కంప్యూటర్ దగ్గరకు వెళ్లి ఈమెయిల్ చూశాడు. బిల్‌గేట్స్ పంపించాడు. వెంటనే గిల్లెస్పీకి తాను బిల్‌గేట్స్‌ను తిట్టుకుంటూ పంపిన ఈమెయిల్ గుర్తుకువచ్చింది.

'సమాధానం ఇచ్చాడన్నమాట' అనుకుంటూ చూశాడు.

"డియర్ గిల్లెస్పీ! నువ్వు చేసిన ఆరోపణ సరైనదే. నా దోషం ఒప్పుకుంటున్నాను. నేను 'నెట్' ప్రచారం చేసి లాభాలు గడించాను. ఆ నెట్‌ను పోర్నోగ్రఫీ కోసం వాడుతూ సమాజాన్ని కలుషితం చేసే వీలు పరోక్షంగా కల్పించిన వాడినయ్యాను. నా దోష పరిహారంగా అటువంటి నేరస్తులను ఏరివేసేందుకు సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాం 'చైల్డ్ ఎక్స్‌ప్లాయిటేషన్ ట్రాకింగ్ సిస్టమ్ (CETS)ను తయారుచేశాను. ఇందుకోసం నా మైక్రోసాఫ్ట్ టీమ్ మీకు నేర పరిశోధనలో అన్ని విధాల సహాయపడుతుంది".

అది చదువుతూనే సంతోషం పట్టలేక పెద్దగా అరిచాడు గిల్లెస్పీ.

* * *

"పిల్లలపై అత్యాచారాలను సంపూర్ణంగా నిర్మూలించాలన్నది నా లక్ష్యం. ఇందుకు ప్రపంచమంతా కలసికట్టుగా ఉద్యమించాలి. ఇలా అత్యాచారాలకు గురయ్యే పిల్లల్లో ఐన్‌స్టీన్‌కు మించి తెలివైన వాళ్లుండవచ్చు. దేశాధ్యక్షులు ఉండవచ్చు. గొప్ప రచయితలు ఉండవచ్చు. పిల్లలు స్వేచ్ఛగా, స్వతంత్రంగా, హాయిగా, ఆనందంగా బతికే వీలు కల్పించిన సమాజమే సభ్య సమాజం. అటువంటి సభ్య సమాజాన్ని సాధించేందుకు మనమంతా కలసికట్టుగా కృషి చేయాలి" అంటాడు గిల్లెస్పీ ఎంతో ఆత్మ విశ్వాసంతో.

●

ఆదివారం క్విజ్

## సమాధానాలు

1. శృంగారం 2. అరవై
3. ఆఫ్గని 4. తింపూ 5. 1950-62